షుగర్‌కు బై బై!

డ్రగ్ థెరపీతో డయాబెటిస్ మటుమాయం
ఇన్సులిన్, మందుల వాడకానికి చెల్లు › 7

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 16.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 41 ॥ వెల (Price) రూ.6.50 | దక్షిణాయనం ప్రారంభం

మంగళవారం, సూర్యోదయం: 5-50, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: దశమి రాత్రి 8-34 వరకు. నక్షత్రం: విశాఖ రాత్రి 2-13 వరకు. వర్జ్యం: ఉదయం 6-30 నుంచి ఉదయం 8-13 వరకు. రాహుకాలం: పగలు 3-37 నుంచి సాయంత్రం 5-15 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-27 నుంచి ఉదయం 9-19 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-16 నుంచి రాత్రి 12-00 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-47 నుంచి సాయంత్రం 6-30 వరకు. కర్కాటక సంక్రమణం ఉదయం 11-18 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ఉద్యోగార్థుల ఆందోళనలతో అశోక్‌నగర్ అట్టుడుకుతున్నది. పలు కాలనీలను పోలీసులు అష్టదిగ్బంధం చేశారు. సోమవారం సాయంత్రం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌కు ర్యాలీగా బయల్దేరబోయిన గ్రూప్స్ అభ్యర్థులను సిటీ సెంట్రల్ లైబ్రరీ లోపలికి తోసి బయటి గేట్లు మూసివేస్తున్న పోలీసులు





గ్రూప్స్ పోస్టుల పెంపుకోసం నినదిస్తున్న ఓ యువతిని అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు.. సెక్రటేరియట్ ముట్టడిలో అరెస్టయిన బీసీ జనసభ నేత రాజారాంయాదవ్, విద్యార్థి నేతలు

# నిర్బంధంలో నిరుద్యోగి

- ఉదయం సచివాలయం!.. సాయంత్రం సిటీ సెంట్రల్ లైబ్రరీ! ఉద్యోగార్థుల నిరసనలతో ఉద్రిక్తత
- అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు.. ఎక్కడికక్కడ అరెస్టులు.. లైబ్రరీ గేట్లు మూసి మరీ నిర్బంధం
- ఢిల్లీకి చేరిన ఉద్యమం.. నేడు జంతర్‌మంతర్ వద్ద ధర్నా.. రాహుల్‌గాంధీ ఇంటి ముట్టడికి పిలుపు › 2

# రుణమాఫీకి కొర్రీలెన్నో!

## రేషన్‌కార్డు ఆధారంగా 'కుటుంబం' గుర్తింపు.. ఒక కుటుంబంలో రైతులెందరున్నా 2 లక్షలే మాఫీ

## పీఎం కిసాన్ నిబంధనలూ వర్తింపు.. కొట్టివేతలన్నీ పోతే సగంమందికైనా ప్రయోజనం దక్కేనా?

- రూ.2 లక్షల కన్నా ఎక్కువ ఉన్న రుణాన్ని రైతులే చెల్లించాలట! తర్వాతే ఖాతాలో డబ్బులేస్తారట!
- అనర్హులకు రుణమాఫీ అయితే.. తిరిగి రికవరీ!
- బంగారం కుదువపెట్టిన పంట రుణాలకు వర్తించదు
- 29 అంశాలపై బ్యాంకుల నుంచి వివరాల సేకరణ
- మార్గదర్శకాలు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్, జూలై 15(నమస్తే తెలంగాణ): రూ.2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రంలో భూమి కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల రుణ మాఫీ చేయనున్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు ఆధారంగా కుటుంబాన్ని గుర్తించనున్నట్టు స్పష్టంచేసింది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎం కిసాన్ పథకం మినహాయింపులను కూడా వర్తింపజేయనున్న ట్టు పేర్కొన్నది. ఏ కుటుంబానికైనా రూ.2 లక్షలకు మించిన రుణం ఉంటే, ఎక్కువ ఉన్న ఆ మొత్తాన్ని ఆయా రైతులు బ్యాంకులకు చెల్లించాలని, ఆ తరువాతనే రుణమాఫీ నిధులు వారి ఖాతాలో జమ చేస్తామని వెల్లడించింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 › 6వ పేజీలో

### సందేహాలెన్నో!

మార్గదర్శకాలతో మరింత గందరగోళం
కొన్నేండ్లుగా కొత్త రేషన్ కార్డులు లేవు
కొత్తవి ఇవ్వకుండానే మాఫీ చేస్తరా? › 6
అట్లయితే లక్షల కుటుంబాలకు అనర్హత

### పీఎం కిసాన్ నిబంధనాలు!

- అనర్హులుగా రిటైర్డ్, ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగులు
- రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారికీ వర్తించదు
- డాక్టర్లు, న్యాయవాదులు, ఇంజినీర్లు, ఐటీ చెల్లింపుదారులూ రుణమాఫీకి దూరమే › 6

### ప్రభుత్వ ఉద్యోగులకు రుణమాఫీ లేనట్టే!

రేషన్‌కార్డు లింకు, పీఎం కిసాన్ నిబంధనల వర్తింపే కారణం › 6
7 లక్షల కుటుంబాలకు నష్టం!



### రైతుల వలపోత వదిలి వడపోతపైనే దృష్టి

రైతు భారం కన్నా ప్రభుత్వ భారం తగ్గించుకునే యత్నం
ఎన్నికలకు ముందు చెప్పిందేంది? ఇప్పుడు చేస్తున్నదేంది?
మాటతప్పడం కాంగ్రెస్‌కు అలవాటే: హరీశ్‌రావు › 6



### మార్గదర్శకాల పేరుతో మభ్యపెట్టే యత్నం

రుణమాఫీ పొందేదెందరు.. రేషన్‌కార్డు లేనోళ్లు ఎందరు?
కేసీఆర్ చేసిన రుణమాఫీ రూ.29,145 కోట్లు
మరి కాంగ్రెస్ చేస్తున్న మాఫీ ఎంత?: నిరంజన్‌రెడ్డి › 6



# ప్రతి రైతుకూ 'భరోసా' ఇవ్వాల్సిందే

- ఎకరాలతో సంబంధం లేకుండా అమలు చేయాలి
- లేదంటే వేల ఎకరాలు పడావుగా మారుతాయి
- పెట్టుబడి కష్టానికి కొంతలో కొంత ఆసరా భరోసా
- వరంగల్‌లో మంత్రుల ముందు కుండబద్దలు కొట్టిన గుంటూరుపల్లి మహిళారైతు రమాదేవి

వరంగల్, జూలై 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రైతుభరోసాను కోతలు పెట్టి, ఏ కొద్దిమందికో అందించడం సరికాదని.. రైతులందరికీ 'భరోసా' ఇవ్వాల్సిందేనని హసన్‌పర్తి మండలం గుంటూరుపల్లికి చెందిన ఎస్ రమాదేవి మంత్రుల ఎదుటే తేల్చి చెప్పారు. రైతు భరోసా అనేది అన్నదాత కష్టానికి అందించే చిన్న పెట్టుబడి సాయం మాత్రమే నని పేర్కొన్నారు. వరంగల్‌లో సోమవారం రైతుభరోసా విధివిధానాలకు సంబంధించి నిర్వహించిన అభిప్రాయ సేకరణ సందర్భంగా ఆమె మాట్లాడారు. 'ఎకరాలతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు రైతుభరోసా వర్తింపజేయాలి. 5,10 ఎకరాలని › 10వ పేజీలో

### ఇంజినీరింగ్ ఫీజు మరింత భారం!

వారంలో పెంపుదలపై టీఏఎఫ్‌ఆర్‌సీ నోటిఫికేషన్!
వచ్చే మూడేండ్ల కాలానికి బీటెక్ కొత్త ఫీజులు › 9

### ఐదు రోజులు భారీ వర్షాలు › 2

25 వరకు రాష్ట్రమంతా వానలు
వేమనపల్లిలో 13 సె.మీ. వర్షం

### రుణగ్రహీతలకు ఎస్బీఐ షాక్!

వడ్డీరేట్లను పెంచిన బ్యాంక్ › 8
వివిధ కాలపరిమితులపై 10 బేసిస్ పాయింట్లదాకా పెంపు
మరింత భారంగా ఈఎంఐలు

## ఓడిన అభ్యర్థి వేదికపై.. ప్రజలెన్నుకున్న ఎమ్మెల్యే నేలపై!

- ప్రజాపాలనలో ప్రజాతీర్పు అపహాస్యం
- కొత్తపేటలో ప్రొటోకాల్‌కు తిలోదకాలు
- అధికారుల తీరుపై ఎమ్మెల్యే సబిత ఆగ్రహం
- స్టేజీ ముందు నేలపై బైఠాయించి నిరసన
- బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల తోపులాట

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూలై 15 (నమస్తే తెలంగాణ): ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం సహజం. అది ప్రజాస్వామ్య స్ఫూర్తి. ప్రజాక్షేత్రంలో ఓడి, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధంలేని వ్యక్తి అధికారిక స్టేజీ మీద కూర్చోవడమంటే? అది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే! ప్రజాతీర్పును అవహేళన చేయడమే! రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కొత్తపేటలో సోమవారం అదే జరిగింది. ఐదుసార్లు › 3వ పేజీలో



ప్రభుత్వ కార్యక్రమంలో ప్రొటోకాల్‌కు భిన్నంగా కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వేదికపై కూర్చుండగా, నేలపై కూర్చుని నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## ప్రజాప్రతినిధుల హక్కుల్ని కాలరాస్తున్న సర్కార్

ప్రొటోకాల్ కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోండి
ఉల్లంఘనలు జరగకుండా సీఎస్, కలెక్టర్‌కు ఆదేశాలివ్వండి
కాంగ్రెస్ నేతలకు సంక్షేమ పథకాల పంపిణీ బాధ్యతలా?
ఇది ప్రజాతీర్పుకు విరుద్ధం.. ప్రజాస్వామ్యానికి విఘాతం
ప్రొటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, జూలై 15 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యేల హక్కులు, వారికి ఉండే ప్రొటోకాల్‌ను స్పీకర్ పరిరక్షించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేల హక్కుల రక్షణ విషయంలో స్పీకర్ తన అధికారాలను వినియోగించాలని, ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరగకుండా ప్రభుత్వ ప్రధానకార్యదర్శితోపాటు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కావాలనే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేనిచోట ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విపక్ష ఎమ్మెల్యే › 3వ పేజీలో

## నేను బతికే ఉన్న!



సచ్చిపోయినానని ఈ సర్కారు అంటున్నది
అందుకే పించన్ ఇస్తలేదు
కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇల్లు ఇచ్చిండు
నాకు పించన్ ఇచ్చేందుకూ వీళ్లకు చేతులొస్తలేవు!
ప్రజావాణిలో ఓ వృద్ధురాలి ఆవేదన

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 15 ( నమస్తే తెలంగాణ ) : 'నేను బతికే ఉన్న. పింఛన్ ఇవ్వండి సారూ' అంటూ ఓ వృద్ధురాలు ఎక్కని మెట్లు, కలవని అధికారి లేడు. అధికారులు కనికరించకపోవడంతో సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకునేందుకు వచ్చింది. ఖైరతాబాద్ బీజేఆర్‌నగర్‌కు చెందిన కే రుక్నమ్మకు 59 ఏండ్లు. భర్త చనిపోవడంతో ఇల్లు గడవడమే కష్టంగా మారింది. పింఛన్ మంజూరు కోసం తహసీల్దార్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని కన్నీటి పర్యంతమైంది. తాను చనిపోయినట్టు రికార్డుల్లో ఉందని, బతికున్నట్టు నిరూపించుకోవాలని అధికారులు చెప్తున్నారని పేర్కొన్నది. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరైందని, ఇప్పుడు మాత్రం పింఛనూ ఇస్తలేరని ఆవేదన వ్యక్తంచేసింది.


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 70 | 102 | 180 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 124 | 205 |

Conditions Apply.
Issued in the interest of consumers


## ఓటరు జాబితా ఆధారంగా బీసీగణన

బీసీలకు రిజర్వేషన్ 24% మించే చాన్సే లేదు
కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 42% రిజర్వేషన్ హామీ
తాజా లెక్కలతో హామీకి మంగళం పలికినట్టేనా?
స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు
ఓటర్ల లెక్కల ఆధారంగా నిర్ణయించే యోచన

హైదరాబాద్, జూలై 15 (నమస్తే తెలంగాణ): మరో హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడినట్టే కనిపిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించింది. అయితే 42 కాస్తా తిరిగేసి 24గా మార్చేందుకు ముందుకు సాగుతున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీ కులగణన చేసి, జనాభా శాతాన్ని తేల్చి వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించింది. కానీ ఇతర రాష్ట్రాల్లో కోర్టు తీర్పులు రిజర్వేషన్లు 50 శాతం దాటవద్దని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇక్కడ కూడా 50 శాతం › 10వ పేజీలో

## బీసీ రిజర్వేషన్లపై యాక్షన్ ప్లాన్



కులగణన ఆధారంగా ఎన్నికలకు వెళ్తే ఎట్లుంటది?
అది తేల్చేందుకు ఎంత సమయం తీసుకుంటారు?
పంచాయతీ ఎన్నికలపై అధికారులతో సీఎం › 10

## పెన్షనర్ల పోరు బాట

### కలెక్టరేట్ల ఎదుట నల్లబ్యాడ్జీలతో ఆందోళన

- ముఖ్యమంత్రి రేవంత్ మొండివైఖరి వీడాలి
- రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి › 3
- మంత్రులు, సీఎస్ చుట్టూ తిరిగినా పనవ్వట్లే
- పెండింగ్ డీఏల కోసం పెన్షనర్ల జేఏసీ నిరసన
- ఈ నెల 30న ఇందిరాపార్కు వద్ద మౌనదీక్ష